సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 02 | మంగళవారం | 01.04.2025

# కడవెండి.. కంటతడి..



- ఎన్ కౌంటర్‌లో మహిళా మావోయిస్టు మృతి
- గ్రామంలో విషాదఛాయలు
- 35 ఏళ్ల క్రితమే పార్టీలోకి రేణుక
- న్యాయవాద వృత్తితో ప్రజా సేవాభావాలు

**పాలకుర్తి, మన చౌరాస్తా :**

జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. రజాకార్ల కాలంలోనే భూస్వాములు, దేశ్ ముఖ్ లకు ఎదురొడ్డి నిలిచిన పోరాటాల గడ్డగా ఖ్యాతి చెందింది. ఈ చారిత్రక గడ్డపై ఎందరో మహానుభావులు పురుడు పోసుకుని వారివారి స్థానాలను సుస్థిరం చేసుకున్నారు. ఈ నేలకు చెందిన మరో ప్రజా పోరాట యోధురాలు చత్తీస్ గడ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో నేల కొరిగారు. మావోయిస్టు పార్టీ స్థానిక నాయకురాలు , మరణించారు. ఎన్ కౌంటర్‌లో మృతురాలి గుర్తింపును ఎస్పీ గౌరవ్ రాయ్ వెల్లడించారు. దంతేవాడ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్‌లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతి గా గుర్తించామన్నారు. చైతుది ఉమ్మడి వరంగల్ జిల్లా కడవెండి గ్రామం.

## 35 ఏళ్ల కిందే...

చైతు 35 ఏళ్ల క్రితం పార్టీలో వెళ్లారు. ఎల్ఎల్‌బీ చదివిన ఆమె కొద్ది రోజులు తిరుపతిలో న్యాయవాదిగా ఆనాడు ప్రాక్టీస్ చేశారు. అటు మహిళా సంఘంలో పని చేస్తూ అప్పటి, ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అలిపిరి దాడి అనంతరం రేణుక అలియాస్ చైతు మావోయిస్టు పార్టీలోకి పూర్తిస్థాయి కార్యకర్తగా వెళ్లినట్టు తెలుస్తోంది. ఆ తరవాత మావోయిస్టు నేత అప్పారావు సహచరిని గా కొనసాగుతూ విప్లవోద్యమంలో స్పెషల్ జోనల్ కమిటీ నంబర్ గా ప్రస్తుతం కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. 35 ఏళ్ల క్రితం పార్టీలో వెళ్లిన రేణుక తండ్రి సోమయ్య ఉపాధ్యాయుడిగా పనిచేసే పదవి విరమణ చేశారు. తనకు ఇద్దరు సోదరులు ఉన్నారు. సోదరుడు రాజశేఖర్ న్యాయవాదిగా పనిచేస్తూ ఒక స్వచ్ఛంద సంస్థకు లీగల్ అడ్వైజర్ గా కొనసాగుతున్నట్టు సమాచారం. మరొక సోదరుడు వెంకట కిషన్ ప్రసాద్ ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో ఓ ప్రముఖ న్యూస్ ఛానల్ లో జర్నలిస్టుగా పనిచేస్తున్నట్టు తెలుస్తోంది. గతంలో ఇతను కూడా మావోయిస్టు అగ్రనేతగా పనిచేసి అనారోగ్య కారణాల వల్ల ప్రభుత్వానికి లొంగిపోయినట్లు తెలిసింది.

కడవెండి గ్రామం అంటేనే రజాకార్లకు సైతం గుండెల్లో వణుకు పుట్టించిన గ్రామం.. విప్లవాల ఖల్లా గా పేరుంది. రేణుక మరణంతో కడవెండి గ్రామం లో విషాద ఛాయలు నెలకొన్నాయి. రేణుక తల్లిదండ్రులు ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్నట్టు సమాచారం. తన మృతదేహాన్ని తీసుకురావడానికి వాళ్లు కుటుంబ సభ్యులతో కలిసి ప్రయత్నాలు చేస్తున్నారు. వీరి కుటుంబం ఆదర్శ బావాలు గల కుటుంబంగా పేరుంది. మేనమామ సైతం అజ్ఞాతంలో ఉన్నట్టు తెలుస్తుంది.



2 లో

# ముస్లింలకు కాంగ్రెస్ అండ

- ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు.



భక్తిశ్రద్ధలతో

## రంజాన్ వేడుకలు

- ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన కలెక్టర్

2



సమాజ చైతన్యంలో

## కవులే కీలకం

- టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో కవిసమ్మేళనం

3





హలో బీసీ..

## చలో ఢిల్లీ..

- ఢిల్లీకి వెళ్లిన విశ్వకర్మ సంఘం నేతలు

3



# భక్తిశ్రద్ధలతో రంజాన్

**జనగామ, మన చౌరాస్తా :** రంజాన్ పండుగ జిల్లాలోని ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గీత నగర్ ఉన్న ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పలువురు అధికారులు, మతపెద్దలు, ప్రజాప్రతినిధులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, డీసీసీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ నితిన్ చేతన్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, టీఎన్జీవోస్ అధ్యక్షుడు ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.





# ముస్లింలకు కాంగ్రెస్ అండ

## ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రం లోని ముస్లిం మైనారిటీ నాయకులు, ఏక్ మినార్ మజీద్ అధ్యక్షుడు మహమ్మద్ జమాల్ షరీఫ్ రంజాన్ పండుగను పురస్కరించుకుని ఎంపీని ఆహ్వానించగా, ఆయన ఆహ్వానం మేరకు ఎంపీ జనగామకు విచ్చేశారు. జనగామ పట్టణ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జమాల్ షరీఫ్ మాట్లాడుతూ తన ఆహ్వానాన్ని మన్నించి ఎంపీ తన స్వగృహానికి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్‌లో భాగమైన జనగామ నియోజకవర్గం అభివృద్ధికి తాను ప్రత్యేక శ్రద్ధ చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ డీసీసీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరీ చేతన్ నితిన్, సీఐ దామోదర్ రెడ్డి, జనగామ జమతుల్ ఉమ్లా అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ హఫీజ్, ఇద్రిస్, సలామ్, తహసీన్, కాంగ్రెస్ నాయకులు చెంచారపు శ్రీనివాస రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ స్టేట్ సెక్రెటరీ కంచరాములు, డాక్టర్ రాజమౌళి, మాజీ కౌన్సిలర్ అన్వర్, బాబా, అన్వర్, అలీముద్దీన్, ఆర్‌టీఏ మెంబర్ అభి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
















# కవులతో సమాజ చైతన్యం

జనగామ, మన చౌరాస్తా : సమాజంలో నెలకొన్నసమస్యలపై కవులు తమ కవితల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలను జాగృతం చేస్తూ , ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవడం, ద్వారా సమస్యల సాధకులుగా మారాలని ప్రముఖ కవి పోరెడ్డి రంగయ్య అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ శాఖ జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాల లో నిర్వహించిన సామాజిక కవి సమ్మేళనం కవి పొట్టబత్తిని భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రంగయ్య మాట్లాడుతూ ఇలాంటి సామాజిక కవి సమ్మేళనాలు ఉపాధ్యాయ సంఘాలు పెట్టడం అభినందనీయమని , జనగామ గడ్డ కవిత్వాలకు, కవులకు పెట్టింది పేరని, అభ్యుదయ సాహిత్యం, జానపద సాహిత్యం, పౌరాణిక సాహిత్యాలు అనేకం ఈ ప్రాంత కవుల నుండి వచ్చాయని అన్నారు. టీపీస్యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సమస్యలను గుర్తించి, తమ కవితల ద్వారా ప్రజల్లో, ప్రభుత్వాల్లో ఆలోచనలు రేకెత్తించి, సమస్యలు సాధన అయ్యేలా కృషి చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరినీ కదిలించింది కవులు, కళాకారులు, సాహిత్యమని అన్నారు. ఈ సామాజిక సమ్మేళనంలో 42 మంది కవులు వివిధ సామాజిక అంశాలను తీసుకుని చెప్పిన కవితలు ఆహుతులను అలరించాయి, ఆలోచింపజేశాయి. కవి సమ్మేళనం అనంతరం కవితాగానం చేసిన 42 మందిని ఉచిత రీతిన సత్కరించారు. కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా గుండె కనకయ్య, లక్ష్మణ్ గౌడ్ వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మదూరి వెంకటేష్, జిల్లా కార్యదర్శులు కృష్ణమూర్తి, శ్రీహరి, యాదవ రెడ్డి, వివిధ మండలాల బాధ్యులు శ్రీనివాస్, వనం నర్సింహులు, రాజమల్లు నవీన్, దామోదర్ రెడ్డి, కొలిపాక బాలయ్య, పానుగంటి రామ్మూర్తి, సదానందం, శ్రీనివాస రావు, శేషు కుమార్, స్వరూప, ఉమాదేవి, మంజుల, రాజు, జైపాల్ రెడ్డి, నిమ్మ రామ్ రెడ్డి పాల్గొన్నారు.

WANTED విలేకరులు కావలెను



www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way



'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812



# హలో బీసీ.. చలో ఢిల్లీ


**జనగామ, మన చౌరాస్తా :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన విషయం తెలిసిందే. అదే 42 శాతాన్ని పార్లమెంటులో ఆమోదించడం కోసం ఏప్రిల్ 2న తలపెట్టిన హలో బీసీ.. చలో ఢిల్లీ కార్యక్రమానికి జనగామ జిల్లా తరఫున కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి విశ్వకర్మ సంఘం జిల్లా నేతలు తరలివెళ్లారు. అధ్యక్షుడు దీగోజు నరసింహచారి, కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దీగోజు సాంబచారి, పెద్దలు బత్తోజు సిద్ధిరాములు, చెల్లోజు నవీన్ చారి, రాజోజు భాస్కర్, మన్రోజు కరుణాకర్, ఆకునూరి అంజనేయులు, పోలోజు బన్నీ, మహిళ నాయకురాలు మద్దోజు గంగాభవాని, దిగోజు శ్రీలక్ష్మి, మునగువారు ఢిల్లీకి వెళ్లిన వారిలో ఉన్నారు.



# అర్హులందరికీ 'రాజీవ్ యువ వికాసం'

**– కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ, మన చౌరాస్తా :** కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో హైదరాబాద్ నుంచి రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి, ఉన్నతాధికారులు తో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టి. మంత్రి శ్రీధర్ బాబు, లు కలిసి జిల్లా కలెక్టర్లతో రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు స్వీకరణపై సుదీర్ఘంగా చర్చించారు. జనగామ జిల్లా నుండి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు స్వీకరణపై సమీక్ష అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ... యువత స్వయం ఉపాధికై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు కూడా దరఖాస్తును డౌన్లోడ్ చేసుకోవాలని, పూర్తి చేసి ఇవ్వాలని, అలాగే దరఖాస్తు చేయని వారు ఆన్లైన్ లోని దరఖాస్తును డౌన్లోడ్ చేసుకొని పూర్తి చేసి ఇవ్వాలని లబ్దిదారులకు సూచించాలన్నారు. లబ్దిదారులు పూర్తి చేసిన దరఖాస్తులను మున్సిపాలిటీలోను, మండల కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రాలలో స్వీకరిస్తున్నట్లు తెలిపారు. హెల్ప్ లైన్ డెస్క్ లు ఏర్పాటు చేసి లబ్దిదారులకు అవగాహన పరచాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి సమాచారం అందేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో బీసీ సంక్షేమాధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమాధికారి విక్రమ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి ప్రేమకళ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవిలత తదితరులు పాల్గొన్నారు.



# గిబ్లి.. కీర్తి..




ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన గిబ్లి ఆర్ట్ ఫోటోస్ కనిపిస్తున్నాయి. గత రెండు రోజులుగా ఈ ఏఐ ఫోటోస్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. సామాన్యుల నుంచి సెలబ్రెటీస్ వరకు చాట్ జీపిటీ ఉపయోగించి తమ ఫోటోలను అప్లోడ్ చేసి గిబిలి ఫోటోలుగా మార్చుకుంటున్నారు. తాజాగా ఓ హీరోయిన్ ఫోటోస్ చూస్తే మీరు ఫిదా అయిపోతారు. ప్రస్తుతం చాట్ జీపీటీలో గిబ్లి స్టైల్ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ ట్రెండింగ్ గా మారాయి. చాట్ జీపిటీ అనేది ఇప్పుడు ప్రతి ఒక్కరికి తెలిసిన ఒక కృతిమ మేధ. ఇప్పుడు ఇందులో అందుబాటులోకి వచ్చిన ఏఐ గిబిలి ఫోటోలకు జనాల నుంచి విపరీతమైన క్రేజ్ వస్తుంది. సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు ప్రతి ఒక్కరు ఈ చాట్ జీపిటీ ద్వారా గిబ్లీ కళను ప్రయత్నిస్తున్నారు.   తాజాగా టాలీవుడ్ ఇండస్ట్రీలోని ఓ టాప్ హీరోయిన్ సైతం తన ఫోటోను గిబిలి ఆర్ట్ లోకి మార్చేసింది. పైన ఫోటోను చూశారు కదా.. గ్రీన్ డ్రెస్‌లో క్యూట్ గా కనిపిస్తున్న ఈ అమ్మాయి ఎవరో గుర్తుపట్టారా.. ? చాట్ జీపిటీ ఏఐకి సైతం మతిపోగొట్టేస్తుంది. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? దక్షిణాదిలో ఆమె టాప్ హీరోయిన్. తెలుగులో ఫస్ట్ సినిమాతోనే సూపర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత అద్భుతమైన నటనకు ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ సైతం అందుకుంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం భాషలలో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుని అతి తక్కువ సమయంలోనే టాప్ హీరోయిన్ గా క్రేజ్ సొంతం చేసుకుంది. ఇప్పుడు హిందీలో వరుస ఆఫర్స్ అందుకుంటుంది. ఇటీవలే తన ప్రియుడిని పెళ్లి చేసుకుని వైవాహిక బంధంలోకి అడుగుపెట్టింది. ప్రస్తుతం ఈ అమ్మడు సోషల్ మీడియాలో అరాచకం సృష్టిస్తుంది. ఒకప్పుడు పద్దతిగా కనిపించిన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది. ఆ హీరోయిన్ మరెవరో కాదండి.. మహానటి కీర్తి సురేష్. తాజాగా సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్న ఏఐ చాట్ జీపిటీ క్రియేట్ చేస్తున్న గిబిలి ఫోటోలను షేర్ చేసింది కీర్తి. తాజాగా ఆమె ఫోటోస్ నెట్టింట ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోస్ చూసి బ్యూటీఫుల్.. క్యూటీ అంటూ హార్ట్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు నెటిజన్స్. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో నార్త్ అడియన్స్ ముందుకు వచ్చిన ఈ సినిమా.. ఇప్పుడు హిందీలో మరో క్రేజీ ఛాన్స్ కొట్టేసినట్లు తెలుస్తోంది.